18 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శుక్రవారం 24 జనవరి 2025 | పేజీలు : 13


ఇబ్రహీంపట్నం ప్రజల

# రుణం తీర్చుకుంటా

– రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 23) : ఇబ్రహీంపట్నంను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఈ నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆదిభట్ల చౌరాస్తా నుండి మంగళపల్లి ఎక్స్ రోడ్ వరకు డబల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆయన ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... మిగతా 2లో

గ్రామ సభల వద్ద గొడవలు...

# బీఆర్ఎస్ కుట్ర

- వాళ్లు చేయలేరు... కాంగ్రెస్ చేస్తుంటే ఓర్వలేరు
- ఎవ్వరెన్ని కుట్రలు చేసినా... అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వం లక్ష్యం
- టీపీసీసీ మెంబర్ రాచమల్ల సిద్దేశ్వర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 23) : పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో ఆగమాగం చేసిన బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదు. తమపై ఎంతో విశ్వాసం ఉంచి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చుకున్న ప్రజలకు మేలు చేయాలని ఈ ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకుంటూ... మిగతా 2లో

# అభివృద్ధి పనులపై సమీక్ష

**-మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



కొడంగల్, జనవరి 23 (మేజర్ న్యూస్): మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కొడంగల్‌లోని కడా కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటికే మంజూరైన వివిధ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. మిగతా 6లో

# దేశవ్యాప్తంగా నాశనమవుతున్న కాంగ్రెస్

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- డా.బీఆర్ అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సే
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- బూత్ అధ్యక్షులే బీజేపీకి మూలస్తంభాలు
- మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) ః దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాశనమవుతుందని, నాలుగేళ్లు ఉంటారో పోతారో తెలియని పరిస్థితి వచ్చిందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అధ్యక్షతన కేజీఆర్ గార్డెన్‌లో గురువారం నియోజకవర్గస్థాయి బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ.... ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తారని, గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు, బూత్ అధ్యక్షులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం, ధర్మం కోసం గెలవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బీఆర్ఎస్ నాశనం చేసిందని మండిపడ్డారు. రాష్టంలో ఖజానా లేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమన్నారు. గత కేసీఆర్ పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. మిగతా 2లో

## ఘనంగా నేతాజీ 128వ జయంతి



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 23)ః తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేట కేంద్రంలో స్టార్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ గౌడ్, నాయకులు అబ్దుల్ ఖాన్, స్టార్ యువజన సంఘం సభ్యులు గుల్య గారి చంద్రశేఖర్ గౌడ్, దూడల వెంకటేష్ గౌడ్, టి. చంద్ర శేఖర్ గౌడ్, మహమ్మద్ నసిర్, జూపల్లి ప్రసాద్, నర్సింగ్ రావు గౌడ్, కుమ్మరి బాలరాజ్, పవన్ ముదిరాజ్, మేడి రవి, బుర్క వెంకటేష్, డప్పు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో

# మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాక్షసత్వం

▶▶ భార్యను హతమార్చి, ముక్కలు చేసి, కుక్కర్లో ఉడికించిన కసాయి ▶▶ అత్తమామలతో కలిసి తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు ▶▶ పోలీసు అదుపులో నిందితుడు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 23): రాచకొండ కమిషనరేట్ మీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యను అతి కిరాతకంగా అతిమర్చిన రాక్షసత్వంతో్ హత్య చేసిన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందన్న కథనాలు క్రమంలో మీర్పేట్ పోలీసులు భార్యాభర్తల మధ్య చిన్న గొడవ కారణం వల్ల ఇంట్లో నుండి చెప్పకుండా వెళ్లిపోయిందన్న ఫిర్యాదు పై మిస్సింగ్ కేస్ నమోదు చేసి దర్యాప్తులో సంబంధించిన వాస్తవాలపై మీర్పేట్ పోలీస్ స్టేషన్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా దండుపల్లి కీ చెందిన ఉప్పాల వెంకటరమణ సుబ్బమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. ఈమె పెద్ద కూతురు వెంకట మాధవి (35)నీ ప్రకాశం జిల్లా జేపి చెరువుకు చెందిన ఆర్మీలో పనిచేసే గురుమూర్తికి ఇచ్చి 13 ఏళ్లు క్రితం వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు సంతానం.ఒక బాబు, ఒక అమ్మాయి ఉన్నారు.గురుమూర్తి ఆర్మీలో ఉద్యోగం చేస్తూ రిటైర్ అయిన గురుమూర్తి డి ఆర్ డి ఓ ల్లో కాంచనబాగ్ లో అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ మీర్పేట్ జిల్లెల్గూడ న్యూవెంకటేశ్వర కాలనీలో నివసిసూన్న, ఈ నేపథ్యంలో భార్యపై (వెంకట మాధవి ) తీవ్ర అనుమానం పెంచుకున్న గురుమూర్తి ఆమెను అతికిరాతంగా రాక్షసత్వంతో హత్య చేసి బాడీని ముక్కలు ముక్కలు గా నరికి ఇంట్లోనే మృతిదేవాన్నీ ముక్కలను ఈటర్ బకెట్లో ఉడికించిన అనంతరం స్థానిక చందన చెరువులో పడేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పక్క ప్లాన్ ప్రకారమే... ఈనెల 16న భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. ముందుగానే భార్య మాధవిని హత్య చేయాలని ప్లానింగ్ వేసుకున్న గురుమూర్తి. ఏమి తెలియనట్లు 18 తారీకు రోజు అత్తమామలతో కలిసి గురుమూర్తి నా భార్య మిస్సింగ్ అయిందని కేసు నమోదు చేయమని మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మీర్పేట్ పోలీసులు దర్యాప్తులో నిందితుడు గురుమూర్తి అనితెలుసుకోన విచరణ చేసి పూర్తి వివరాలుతో తెలుసుకున్నాక నిందితున్ని రిమాండ్ కు పంపిస్తామని మీర్పేట పోలీసులు తెలిపారు.

# దేశవ్యాప్తంగా నాశనమవుతున్న కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి...** కచర బీఆర్ఎస్‌ను శుభ్రం చేయాల్సిన బాధ్యత బీజేపీపై ఉందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పైసలతో నడుస్తుందన్నారు. డా.బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందన్నారు. అంబేద్కర్‌పై అంబేద్కర్ పీఏను పోటీ చేయించి ఓడించిన ఘనత కాంగ్రెస్‌ది అని మండిపడ్డారు. అంబేద్కర్‌ను ఓడించేందుకు నెహ్రూ ప్రచారం చేశారన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చింది బీజేపీ ప్రభుత్వం అని గుర్తుచేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం పోయిందని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలను గెలుచుకునేందుకు కృషి చేస్తామన్నారు.బీజేపీని గ్రామస్థాయిలో సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టామని, బూత్, మండల కమిటీలా నియమాకం పూర్తి చేశామని, త్వరలో జిల్లా,రాష్ట్ర కమిటీల ఎన్నిక ఉంటుందన్నారు.

బూత్ అధ్యక్షులే బీజేపీకి మూలస్తంబాలు : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

బూత్ అధ్యక్షులు బీజేపీకి మూలస్తంబాలు, పునాదులని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అంచలంచెలుగా ఎదుగుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీలు రాజకీయంగా ఎదిగేందుకు బీజేపీ కృషి చేస్తుందన్నారు. గత పాలనలో పేదరిక నిర్మూలన జరగలేదన్నారు. బీజేపీ దళిత,గిరిజనులను దగ్గరకు తీసుకుంటుందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ దోచుకుతింటున్నాయని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు సభ్యులు గెలుచుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కంజర్ల ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, వెంకట్‌రాంరెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం,యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, 5 మండలాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నేతాజీ 128వ జయంతి



**మొదటిపేజీ తరువాయి...** మూడు చింతల పల్లి మండలంలో......

స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా మూడు చింతల పల్లి మండలం కేశవరం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉడతల బలరాం గౌడ్, కృష్ణ గౌడ్, భూమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్,మైసయ్య యాదవ్, ఇంద్రసేనారెడ్డి, కొమురయ్య యాదవ్, కిష్టయ్య గౌడ్, కొంపల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలి




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 23): స్థానిక కార్పొరేటర్లు ప్రత్యేక చొరవ తీసుకొని కార్పొరేషన్ పరిధిలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని కార్పొరేషన్ కమిషనర్ తో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం వార్డు సభలు 6,7, 8, 9, 10, 19, 27, 31 డివిజన్లోని వార్డు సభలు నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇంద్రమ్మ ఇండ్లు, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన వార్డుల్వారిగా వార్డుల సభలు నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత స్థానిక కార్పొరేటర్లు వహించారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే వారు బడంగ్ పేట నగరపాలక సంస్థ కార్యాలయంలోని హెల్ప్ డేస్క్ కౌంటర్ నందు చేసుకొనవచ్చును అని వార్డు సభలలో కార్పొరేషన్ కమిషనర్ పి సరస్వతి తోపాటు మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు ఇతర ప్రముఖులు వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : కౌన్సిలర్ సప్పిడి లావణ్యారాజు



మహేశ్వరం,మేజర్‌న్యూస్( జనవరి 23): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని కౌన్సిలర్ సప్పిడి లావణ్యారాజు తెలిపారు.గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ 13వ వార్డు సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లావణ్యారాజు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల్లో అవకతవకలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అర్హులైన వారికి కాకుండా ఇతరులకు ఏక పక్షంగా పథకాలు ఇవ్వడం ఎంతవరకు న్యాయమని అన్నారు.ప్రజా పాలనలో పేదలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ,లేని యేడల ప్రభుత్వంపైపోరాటానికి సిద్ధమని తెలిపారు.స్థానిక ఎన్నికల కోసమే పథకాలను ప్రవేశ పెట్టారని ప్రతి వార్డు సభలో గొడవతో సభలు ముగించారని అన్నారు.తుతు మంత్రంగా సభలు నిర్వహించారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపిఓ రఘుపతి, వార్డు ఆఫీసర్ జానకీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నం ప్రజల

# రుణం తీర్చుకుంటా



**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రంలోని ప్రతి కనెక్టివిటీ రోడ్లకు డబల్ రోడ్లు వేయించుటకు ప్రతిపాదనలను సిద్ధం చేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మన్నెగూడ నుండి ఓవైసీ హాస్పిటల్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు, పెద్ద అంబర్ పేట నుండి నాగార్జున సాగర్ వరకు పెద్ద రోడ్డు నిర్మాణానికి అధికారులను ఆదేశించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతాన్ని దశల వారీగా అభివృద్ధి చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఐటి రంగం అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా 45 వేల కోట్ల వ్యయంతో అమెజాన్ సెంటర్ లాంటి కంపెనీలు హైదరాబాద్ కు వస్తున్నాయని అన్నారు. వై. ఎస్. ప్రభుత్వం హయాంలో తాను ఐ.టి. మంత్రిగా ఉన్నప్పుడు టాటా కన్సల్టెన్సీ కి 25 ఎకరాలు కేటాయించి ఇవ్వడంతో అ కంపెనీ ఆదిభట్లకు రావడం ఈ ప్రాంత వాసుల దశ తిరిగిందని తెలిపారు. 4 సంక్షేమ పథకాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ/వార్డు సభల్లో ఎలాంటి అపోహాలకు తావు ఇవ్వకుండా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని, ఈ జనవరి నుండి రేషన్ కార్డు ద్వారా 50 రూపాయల సన్న బియ్యాన్ని అందజేయడం జరుగుతుందని, హైదరాబాద్ కు మరో మణిహారంగా ఖీఖీఖీ నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలోని కోహెడ మార్కెట్ అభివృద్ధికి 2 వేల కోట్ల నిధులకు కేబినెట్ ఆమోదం పొందడం జరిగిందని, ఈ ప్రాంత వసూలు కోరిన విధంగా రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అంచెలంచెలుగా అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గతంలో పార్లమెంటు సభ్యులుగా ఉండి ఈ ప్రాంతానికి సూపరిచితులైన మంత్రి గారు తాను ప్రతిపాదించిన మాల్ నుండి హైదరాబాద్ వరకు 6 లైన్ల నాగార్జున సాగర్ రోడ్డును ఏర్పాటు చేయుటకు మంజూరు చేయాలని, ఆదేవిధంగా కొన్ని లింకు రోడ్లను కూడా వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆదిభట్ల మున్సిపల్ ఛైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, రోడ్ల అభివృద్ధి ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ స్రవంతి, గడ్డి అన్నారం మార్కెట్ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ. ఎన్. సి. మోహన్ నాయక్,సంబంధిత అధికారులు తడితరులు పాల్గొన్నారు.

### గ్రామ సభల వద్ద గొడవలు...

# బీఆర్ఎస్ కుట్ర

**మొదటిపేజీ తరువాయి...** అనవసరంగా బద్నాం చేయాలని విపక్ష బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని టీపీసీసీ మెంబర్ రాజీవ్‌గాంధీ పంచాయతి రాజ్ సంఘటన్ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ మండిపడ్డారు. గురువారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత ప్రభుత్వం హయాంలో అన్ని విధాలా ధగాకు గురైన ప్రజలకు ఇప్పుడైనా మేలు చేద్దామనే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్తికంగా విపక్ష బీఆర్ఎస్ బద్నాం చేస్తుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత ఉండాలనే సదుద్దేశ్యంతో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారులను ఎంపిక చేస్తుంటే... సభలవద్ద ప్రతిపక్షాల నాయకులు కావాలనే గొడవలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రజలకు మేలు జరుగుతుంటే బీఆర్ఎస్ వాళ్ల తట్టుకోలేకపోతున్నారని సిద్దేశ్వర్ అన్నారు. ఎన్నో త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేకపోయిందని అన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని, గతంలో మీరు ఇవ్వలేదు కాబట్టే పెద్ద ఎత్తున ప్రజలు గ్రామ సభల్లో పాల్గొని తమ దరఖాస్తులు ఇస్తున్నారన్నారని ఆయన గుర్తు చేశారు. ఇది తట్టుకోలేని కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి గ్రామ సభల వద్ద అల్లరి చేయిస్తున్నారన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని, గతంలో హామి ఇచ్చినప్రకారం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీ లాగా ఫార్మ్ హౌస్‌లోనో లేక ఎమ్మెల్యేల ఇండ్లల్లోనో దరఖాస్తులు తీసుకోవడం లేదని, బాజాప్తా గ్రామలలో గ్రామ సభలు పెట్టి ప్రజల సమక్షంలో రేషన్ కార్డులకు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు తీసుకుంటుందని అన్నారు. ఈ గ్రామ సభలు అయిపోయిన తరువాత ఎవరైతే రేషన్ కార్డులకు ఇందిరమ్మ ఇండ్లకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి, వారు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనాసరే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని సిద్దేశ్వర్ అన్నారు.

# బి.సి కులగనన సర్వేను వంధ శాతం పూర్తి చేయాలి...

● స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను ఏబిసిడిగా లుగా వర్గీకరించాలి ● బిసిలకు ప్రభుత్వాలు అన్యాయం చేయడం పరిపాటిగా మారింది ● రాజకీయంగా బి.సిలు అణిచివేయబడుతున్నారు ● యువజన నాయకుడు

- వర్కల శివకిశోర్ గౌడ్



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 23): బి.సి కులగనన సర్వేను వంధ శాతం పూర్తి చేసిన తరువాతే ఎన్నికలకు వెళ్లాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ కన్వీనర్, యువజన నాయకుడు వర్కల శివకిశోర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..... దేశంలో ప్రతిఒక్కదానికి లెక్కలు ఉన్నాయని బి.సి లకు మాత్రమే లెక్కలు లేవని, నాటి నుండి నేటి వరకు రాజకీయంగా బి.సి లు అణిచివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రిజర్వేషన్ల పై బి.సి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలందరు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి అఖిలపక్షంతో వెళ్లి బీసీలకోసం ఆనాడు బి.పి మండల్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం నేడు ఉన్న పరిస్థితులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 100% సమగ్ర కులగనన సర్వేను పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలనీ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బీసీ మేధావులు న్యాయ నిపుణులు బిసి సామాజికవేత్తలు అఖిలపక్ష పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. బీసీ రిజర్వేషన్ల పెంపు పై జస్టిస్ ఈశ్వరయ్య రూపొందించిన బీసీ రిజర్వేషన్ల ముసాయిధ చట్టాన్ని ప్రభుత్వం పరిదిలోకి తీసుకొని అసెంబ్లీ సమావేశపరిచి అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రూపొందించిన చట్టాన్ని అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి అఖిలపక్ష పార్టీలు బిసి ఉద్యమకారులతో సీఎం నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని పేర్కొన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను ఏబిసిడిగా లుగా వర్గీకరించి ఈ సంవత్సరం 2025 లో దేశంలో జరిగే జాతి జన గణనలో బీసీ కులగణను చేర్చాలని వర్కల శివకిశోర్ గౌడ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలాను కోరారు.

# జాతీయ ఓటరు దినోత్సవంలో రంగవల్లి పోటీలు

● విజేతలకు జిల్లా అధికారుల ప్రశంసలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 23): జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా, మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఓటరు దినోత్సవం ప్రాముఖ్యతను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

**రంగవల్లి పోటీలు:** ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినుల కోసం ప్రత్యేకంగా రంగవల్లి (ముగ్గుల) పోటీలు నిర్వహించగా, 16 విభాగాలకు చెందిన ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా మహిళ సమాఖ్య, జిల్లా పంచాయితీ కార్యాలయం, రెవిన్యూ, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ, స్త్రీ మరియు వికలాంగుల శాఖల ఉద్యోగినులు తమ ప్రతిభను ప్రదర్శించారు.

**పోటీల ఫలితాలు:** జిల్లా అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి, రంగవల్లులను పరిశీలించారు.

**ఫలితాల ప్రకారం:**

1. పశుసంవర్ధక శాఖ – ప్రథమ బహుమతి 2. రెవిన్యూ శాఖ – ద్వితీయ బహుమతి 3. గ్రామీణాభివృద్ధి సంస్థ – తృతీయ బహుమతి; ఈ రంగ వల్లుల(ముగ్గుల) పోటీలలోని విజేతలకు జిల్లా అధికారులు ప్రశంసలు తెలియజేశారు.

# కీసర పోలీస్ స్టేషన్ - గంజాయి రైడ్‌లో నలుగురు వ్యక్తుల అరెస్ట్



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 23): "మోడీ బిల్డర్స్, లోటస్ అపార్ట్మెంట్స్, బండ్లగూడలో అక్రమంగా గంజాయి విక్రయం జరుగుతోందని సమాచారం అందడంతో, ప్రత్యేక ఆపరేషన్ బృందం (ఎస్వోటి) మల్కాజ్గిరి సిబ్బందితో కలిసి ఈ నెల 22న, దాడి నిర్వహించాం," అని కీసర పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ. వెంకటయ్య పేర్కొన్నారు. ఈ దాడిలో మినుముల రోహిత్ అనే వ్యక్తి గంజాయి విక్రయం చేస్తూ పట్టుబడ్డాడు. అలాగే, గంజాయి కొనుగోలుకు వచ్చిన ముగ్గురు వ్యక్తులు – వల్కంటి సాయి కుమార్, కటకం వరుణ్ చారి, మనుక లక్ష్మన్ గౌడ్ – ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

**పోలీసు వారు స్వాధీనం చేసుకున్నవి:** 1.3 కేజీల గంజాయి, 100 గ్రాముల చెరస్, నాలుగు సెల్ ఫోన్లు. ఈ నెల 22న, పట్టుబడ్డ ఈ వ్యక్తులపై (ఎన్డీపీఎస్ ) చట్టం కింద కేసు నమోదు చేసి, ప్రధాన నిందితుడు మినుముల రోహిత్‌ను గురువారం రోజున కోర్టుకు హాజరుపరచడం జరిగిందని కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.వెంకటయ్య తెలిపారు.

## సరైనా గులాబీ పదేళ్ల పాలన ఉంటే...

# నేడు సమస్యలు ఎందుకు వస్తుండే...

● అందరికి న్యాయం చేసే దిశగానే రేవంత్ ప్రజాపాలన

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి

కీసర, మేజర్ న్యూస్: పదేళ్ల గులాబీ పాలనలో తెలంగాణ ప్రజలకు రేషన్ కార్డులో సక్రమంగా అసలైన లబ్ధిదారులకు అందించి ఉంటే నేడు ఈ సమస్య వచ్చేదే కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి పేర్కొన్నారు. అమరవీరుల పునాదులపై గులాబీ జెండా పరిపాలన పదేళ్లు పాలించి, నమ్మించి ప్రజల మోసం చేసిన నాటి పాలకుల కర్మఫలమే నేడు కాంగ్రెస్ పార్టీ అనుభవిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం గ్రామ గ్రామాన నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనపై గ్రామ సభలు నిర్వహిస్తుందని ఓర్వని గులాబీ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కక్ష సాధింపులు సాధిస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా కల్పించడమే ధ్యేయంగా గ్రామసభలు కొనసాగుతున్నాయని దానికి ప్రజల



నుండి సానుకూల స్పందన ఉన్నప్పటికీ గులాబీ పాలన బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాటుతో నేడు ఈ పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి నెలకొంద న్నారు. గడిచిన పదేళ్ల పాలన బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలను ప్రజలకు కులంకుశంగ వివరించి ఈ ఏడాది పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజల కోసం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను వివరించి సంక్షేమ పథకాలు అందిస్తామని వంగేటి పర్వత్ రెడ్డి తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ పాలనలో ప్రజల నుండి ఇలాంటి సంఘటనలు ఎదుర్కోవ డం సహజమేనని దాంట్లో ఉన్న లోపాలను సవరించుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని, సంక్షేమ దిశగానే కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఉంటుందని పర్వత్ రెడ్డి పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు...

● పీర్జాదిగూడ నగర 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, మేజర్ న్యూస్ )జనవరి 23): అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలు అందుతాయని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డ్ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రేషన్ కార్డు అర్హులైన జాబితాను ప్రకటించారు, అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... అర్హత కల్గిన ప్రతి ఒక్కరు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం వార్డ్ సభలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హత కలిగిన వారు ఎవరైనా ఉంటే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా డాక్టర్ పివి గీతా లక్ష్మీ పట్నాయక్ ఏకగ్రీవం



వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 23): తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా డాక్టర్ పివి గీతా లక్ష్మీ పట్నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాధిక అధ్యాపకులు శ్రీ చిన్న సోమన్న, డాక్టర్ రవీందర్ మల్లయ్య డాక్టర్ కరీముల్లా 'సుజాత 'శ్వేత'ప్రభు' కిషన్ రావు 'కృష్ణయ్య'మహేశ్వరి' హేమలత మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ శివకుమార్' యాదయ్య' సాయి కుమారి శంకరయ్య, విద్యార్థిని విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివి గీతా లక్ష్మీ పట్నాయక్ గారు కళాశాల అభివృద్ధికై, సంఘం యొక్క అభివృద్ధికై కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అనుమానవస్పద స్థితిలో వ్యక్తి మృతి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 23) :అనుమానవస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామంలో గల రాజ్ కమల్ ప్యాలెస్ పక్కన జేబీ హెూమ్స్ వెంచర్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 16వ డివిజన్‌లో 40 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 23):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సాయి సామ్రాట్ నగర్ కాలనీలో రూ/-30 లక్షల భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ పైప్ లైన్ పనులు,జయభారత్ నగర్ కాలనీలో రూ/-10 లక్షల కమ్యునిటి హాల్ నిర్మాణం పనులకు శంఖుస్థాపన శిలాఫలకలను గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటి మేయర్ తీగల విక్రమ్ రెడ్డి , జిల్లేలగూడ మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ కార్పొరేటర్లు ఉయ్యాల నవీన్ గౌడ్, ధనలక్ష్మి రాజ్ కుమార్ , సిద్దల పద్మ అంజయ్య , సిద్దాల లావణ్య బీరప్ప , కోఆప్షన్ సభ్యులు పల్లెజంగయ్య గౌడ్, టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి , జ్ఞానేశ్వర్ చారి , బి.యాదగిరి ముదిరాజ్ , సుర్విలతా శేఖర్ గౌడ్ , కార్పొరేషన్ డి ఇ వెంకన్న , ఎ ఇ శ్రీనివాస్ , వార్డు అధికారి జాహ్నవి , బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు , జయ భారత్ నగర్ కాలని, సాయి సామ్రాట్ నగర్ కాలనీ, విజయపురి కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు మన్నేంరెడ్డి, మధు , చంద్రూ నాయక్, కమిటీ సభ్యులు కాలనీవాసులు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన వార్డు సభలో అసహనం వ్యక్తం చేసిన కౌన్సిలర్ రవినాయక్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): తుక్కుగూడ మున్సిపాలిటీ 10వ వార్డులో గురువారం ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పని తీరుపై కౌన్సిలర్ బాదావత్ రవినాయక్ తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయని అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులకే సహాయకులుగా మారారని పథకాలకు అర్హులను పేరుకే వార్డు సభలంటూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పేర్లకే పథకాలు వర్తించేలా ఉన్నాయని తెలిపారు.అర్హులందరికి రేషన్ కార్డు ఇందిర మ్మ ఇల్లు రైతు భరోసా పథకాల ఎంపికలో పక్షపాతం చూపిస్తున్నారని అన్నారు.తుక్కుగూడ మున్సిపాలిటీ తుక్కుగూడ టౌన్ 10వ వార్డులో ఈరోజు జరిగిన ప్రజా పాలన వార్డు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ రవి నాయక్ ప్రజా పాలనలో అప్లై చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతుబంధు ఎవరెవరికి వచ్చాయో ఎంతమంది అప్లై చేసుకున్నారు, ఎంతమందికి వచ్చాయో అందరి పేర్లని పరిశీలించి ప్రజా పాలన ప్రోగ్రాంలో రాపించిన అర్హులు అందరి పేర్లు రాకుండా కేవలం 25 శాతం పేర్లే రావడం దాంట్లో 10% కాంగ్రెస్ నాయకుల పేర్లే రావడం ఆ నాయకులకే కమిటీలో నంబర్ గా పెట్టడం దిక్కుమాలిన పరిణామాలని, కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని తెలియజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలందరి కోసం పనిచేస్తే ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం తన సొంత పార్టీ లీడర్ల కోసమే పనిచేస్తుందని స్పెషల్ అధికారులుగా వచ్చిన అధికారులకు కౌన్సిలర్ రవి నాయక్ నిలదీయగా ప్రభుత్వం నిర్వహించే ఇలాంటి కార్యక్రమంలో బీసీ ఎస్టీ ఎస్సీ జనరల్ క్యాటగిరి నుండి ఒక్కొక్కరిగా ప్రజలకు ఈ కమిటీలో సభ్యులుగా పెట్టాలి కానీ మీరు కాంగ్రెస్ పార్టీ లీడర్లకు ఎలా ఈ కమిటీలలో సభ్యులుగా పెడతారు అని కౌన్సిలర్ రవి నాయక్ నిలదీయగా ఇది పైనుంచి వచ్చిన పేర్లు మాకు తెలియదు అని అధికారులు చెప్పడంతో ఈ ప్రభుత్వం తన సొంత లీడర్ల కోసం తప్ప ప్రజల కోసం పనిచేస్తలేదని అర్థమవుతుంది అధికారులు దీంట్లో ఉన్న లీడర్ల పేర్లు తొలగించి మిగిలిన సామాన్య మధ్యతరగతి బీద కుటుంబాల పేర్లని ఎక్కియాలని లేకుంటే ప్రజల తరపున మేము ఈ ప్రభుత్వంతో పోరాడడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాసేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడికక్కడ నిలదీస్తామని ఒక్క మున్సిపల్ 10వ వార్డ్ లోనే కేవలం96 మంది పేర్లు ఇచ్చి మిగిలిన సుమారు 600 పేర్లని ఇవ్వకపోవడం , తుక్కుగూడ మున్సిపాలిటీలో ఎన్ని పేర్లని ప్రకటించకుండా పక్కకు పెట్టారని అర్థమవుతుందని అదేవిధంగా మంఖల్ రెవెన్యూలో రైతుబంధు తీసుకుంటున్న 600 నుంచి 700 ఎకరాలకు రైతుబంధు రాకుండా తొలగించడం జరిగిందని , ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైకి తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కౌన్సిలర్ రవి నాయక్ అభిప్రాయపడ్డారు.

## మణికొండలో లబ్దిదారులకై వార్డు సభలు...




మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 23)ః తెలంగాణ రాష్ట్రం పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను వారి దగ్గరికి చేర్చేందుకు టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వార్డు సభలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడా ప్రైమరి స్కూల్ 10,11,12,17,18 వార్డులకు సంబంధించి ప్రజలకు అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు బరోసా పై సభలను నిర్వహించి వివరించి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, కౌన్సిలర్లు జ్యోతిమల్లేష్, లక్ష్మీనారాయణ, శ్వేతా కిరణ్‌కుమార్, పురుషోత్తం, కమిషనర్ ప్రదీప్‌కుమార్, టిపిఓ సంతోష్ సింగ్, ఏఈ సంజయ్, మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# అపోహలు వద్దు..

- రేషన్‌కార్డుల జారీ, ఆత్మీయ భరోసా నిరంతర ప్రక్రియ
- పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగె వెంకటేష్




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 23) : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ది చేకూరుతుందని, ఇందులో ఎలాంటి అపోహలు వద్దని, అనవసరంగా ఆందోళనకు గురికావద్దని పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగె వెంకటేష్ ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని మంచాల, చెన్నారెడ్డి గూడ, ఎల్లమ్మ తండా గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. గత 15 సంవత్సర కాలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క నిరుపేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేసిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే కొరకు అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలను వర్తింపచేస్తుందన్నారు. కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి వినోద్ కుమార్, మాజీ ఎంపిటిసి నద్మ నరేందర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, గుండెమోని మల్లేష్ ముదిరాజ్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

### -మండల విద్యాధికారి ఎల్.పురన్‌దాస్




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) ఃప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి ఎల్.పురన్‌దాస్ అన్నారు. గురువారం టీయూటీఎఫ్ చేవెళ్ల మండల శాఖ క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయ సమస్యల పరిష్కరంలో ఉపాధ్యాయుల సంఘాల పాత్ర కీలకమన్నారు. ఉపాధ్యాయులకు ఏమైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నీర్‌పాషా, గెజిటెడ్ ఉపాధ్యాయులు మెహరున్నీసా బేగం, లక్ష్మి, టీయూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, మండల గౌరవ అధ్యక్షులు రత్నం, మండల ఉపాధ్యక్షులు అనంతయ్య, సహాధ్యక్షురాలు మమత, సంయుక్త కార్యదర్శి విజయ, కార్యదర్శి ఫర్హిన, అజుం, కమల, యూసుఫ్, మెరిజాన్, ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ, లక్ష్మి, సునీత, జ్యోతి, నాగసంధ్యా, అపర్ణ, అర్చన, ప్రణీత, ప్రవీణ, సుభద్ర, స్వరూప, రుద్రమణి, అనసూయ, అనిత తదితరులు ఉన్నారు.

# మదర్ డైరీ పాలు-ఆరోగ్యానికి మేలు

★మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, నార్మూల్ పాల చైర్మన్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 23):మదర్ డెయిరి నార్మూల్ పాలు సకుటుంబ సంపూర్ణ ఆరోగ్యానికి మేలని నార్మూల్ పాల ఉత్పత్తుల యూనియన్ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ బాల దత్తు మిల్క్ పార్లర్ ను శుక్రవారం జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నల్గొండ రంగారెడ్డి డైయిరీగా ప్రతిరోజు పాడి రైతుల నుండి పదివేల లీటర్ల పైచిలుకు పాలను సేకరిస్తూ, పాడి రైతులకు ఎన్నో సంక్షేమాలు అందిస్తూ, వినియోగదారులకు నాణ్యమైన పాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రంగారెడ్డి డైయిరి అధికారులు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 23) : స్వాతంత్ర్య సమర యోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, భారత దేశం ప్రజల స్ఫూర్తి కెరటం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యం గురువారం మండల కేంద్రంలని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జయంతి తప్ప వర్ధంతి లేని మహోనీయుడు నేతాజీ సుభాస్ చంద్రబోష్ ఆయన దేశంకోసం చేసిన సేవను, ధైర్య సాహసాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయ సాకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ సెల్ కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా, అమంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాలూకా సోషల్ మీడియా ఇన్చార్జ అజీమ్, డీసీసీ కార్యాదర్శి రవీందర్ యాదవ్, ఆంజనేయులు, మల్లేష్ , యాదగిరి, గణేష్ , దేశనాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శీను, సురేష్, రాము, యాదయ్య, రామ స్వామి, యాదయ్య, చంద్రు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని డివిజన్‌గా తీర్చి దిద్దుతా...

- కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్
- డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



మేయర్‌ను సన్మానిస్తున్న కార్పోరేటర్ జంగయ్య.

వేంండి పల్లి, వేంజర్ న్యూస్ (జనవరి 23)ః బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 1వ డివిజన్‌లో నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ సారథ్యంలో 1వ డివిజన్ లో సుమారు 3 కోట్ల నలభై లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ....... ప్రజలకు మౌలిక వసతులకు ప్రజా



డివిజన్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న దృశ్యం.

ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని పేర్కొన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి సారద్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ పోగుల నరసింహ రెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, నాయకులు కుర్రి శివశంకర్, రాసాల కుమార్ యాదవ్, కాంగ్రెస్ యువజన నాయకులు బింగి యోగేష్ యాదవ్, శేఖర్ రెడ్డి, సాగర్, అరుణ్ కుమార్, నాగేంద్ర పటేల్, రాఘవేంద్ర, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కార్పోరేటర్ గుర్రాల రమావెంకటేష్ యాదవ్
- 24వ డివిజన్‌లో వార్డు సభ... ధరఖాస్తుల స్వీకరణ



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 23)ః ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై వార్డు సభను కార్పోరేటర్ గుర్రాల రమా వెంకటేష్



ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం.

యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ కాలనీ వాసులు నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ మేరకు కార్పోరేటర్ గుర్రాల రమావెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రజాపాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆర్వో వెంకటేశ్వర్లు వార్డ్ ఆఫీసర్ సుధీర్, ముద్దం రాంచందర్, వెంకటేష్ గౌడ్, వలపు ఇల్లేష్ , జె.నర్సింహా, కృష్ణ, జైపాల్ రెడ్డి, భాస్కర్, కిషన్, యాదయ్య రాము, ప్రేమ్ కుమార్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ

- రైతు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి
- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కిష్టాపూర్ గ్రామంలో 3.13 కోట్లు వ్యయంతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 23)ః రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి నియోజకవర్గం దోమ మండల కేద్రం లో, పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో 3.13 కోట్లు వ్యయంతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం దోమ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ... రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేశారని, మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇవ్వబోతుందన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని త్వరలోనే కొత్త పెన్షన్ల దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జాబితాలో లేని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకుంటే 26వ తేదీనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు



దోమ మండల కేంద్రంలో గ్రామ సభలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే టి.రామోహన్ రెడ్డి.

అందుతాయి అన్నారు. అనంతరం దోమ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతు రావు, మాజీ ఎంపీపీ పట్లోళ్ల అనసూయ ,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, ఎంపీడీఓ మహేష్ బాబు, తహసిల్దార్ పురుషోతం, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రభాకర్ రావు, కాంగ్రెస్ నేతలు శాంత్ కుమార్, రమేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యాదయ్య గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శేషా రెడ్డి, నరసింహ చారి, మొగులయ్య గౌడ్, రాకొండ అంతి రెడ్డి, జకటి వెంకటయ్య, రాములు, నరసింహ చారి, మడిగా నర్సింలు, కృష్ణారెడ్డి, నీరటి శేఖర్, సత్యమ్మ నరసింహులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




దోమ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 23)ః దోమ మండలంలోని కేజీబీవీ పాఠశాలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న వంటశాలను పరిశీలించారు. శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదుల్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దోమ స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, ఎంపీడీవో మహేష్ బాబు, దోమ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు ప్రజాప్రతినిలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు ప్రారంభం



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 23)ః కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ... విద్యార్థులందరు చదువుతో పాటు క్రీడలలో కూడా పాల్గొనాలని రకాలైన ఆటలు, ఆడటం వలన విద్యార్థుల శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉండాలన్నారు. పాఠశాలతో పాటు మండల, జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయిలో లో నిర్వహించే క్రీడలలో రణించాలన్నారు. పాఠశాలలో నిర్వహించే కబ్బడి, క్రికెట్, వాలీబాల్, ఖోఖో, చెస్, రన్నింగ్, వ్యాసరచన తదితర ఆటలలో పాల్గొన్నలన్నారు. ఈ కార్యక్రమంలో లో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రమాణాలు పెంపోందించే విధంగా కేపీఆర్ఐటీ కళాశాల యాజమాన్యం కృషి

## – చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



బృందం సభ్యులతో చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 23) : విద్యార్థులలో అంతర్జాతీయ ప్రమాణాలు పెంపోందిచే విధంగా కేపీఆర్ఐటీ కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు గురువారం జర్మన్ వర్సిటీ ప్రతినిధి బృందం తెలంగాణ హెడ్ శ్రీకాంత్ కొల్లా, ప్రోగ్రామం హెడ్ ఉద్దయ్ కాంత్‌లను ఆహ్వానించిన సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్లోబల్ సహకారాన్ని పెంపోందించుకునే విధంగా జర్మన్ వర్సిటీ బృందంతో జరిగిన చర్చలో విద్యార్థులకు అధ్యాపకులకు వినూత్న అవకాశాలు మెరుగుపడుతాయని తెలిపారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలను ప్రోత్సహించడంలో కేపీఆర్ఐటీ నిబద్ధతను ప్రతిబింబించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేపీఆర్ఈఎస్ లీడర్‌షిప్ టీమ్ వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ ప్రోఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, కేపీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర ఏక్లార్కర్, కేపీఆర్ఐటీసీఓఈ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# బీజేఎంసీలో ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేసేందుకు చొరవ

– మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో మేయర్, డిప్యూటీ మేయర్‌ల అధ్యక్షతన వార్డు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ప్రజలకు వివరించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తు దారుల జాబితాను చదివి వినిపించారు. జాబితాలో లేని వారి నుంచి నూతన రేషన్ కార్డు కోసం, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడానికి, ఇందిరమ్మ ఇండ్ల కోసం, నూతన పెన్షన్ కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంతోషిరెడ్డి, పుష్పమ్మ, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను పంపిణీ చేయాలి




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 23): రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వాళ్లని ఆన్లైన్ చేయకుండా కాలయాపన చేస్తూ ఇప్పటికైనా అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఎంఎంసి స్థానిక కార్పొరేటర్ బిజెపి నూతన అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి పేర్కొన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిర్ల హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్లో 27వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బిజెపి నూతన అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి సమక్షంలో వార్డు సభ నిర్వహించి ఆ సభలో అధ్యక్షతన ఆయన వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సుమారు రేషన్ కార్డు లేని వాళ్ళు చాలామంది ఉన్నారు. ఇండ్ల కొరకు దాదాపు 150 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రేషన్ కార్డు లేని ఇల్లు లేని వాళ్ళు తప్పనిసరిగా అప్లై చేసుకోగలరని మరొకసారి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ప్రజాపాలనలో అప్లై చేసుకున్న వాళ్లని ఆన్లైన్ చేయకుండా ఇంకా అలానే పెట్టుకుని ఇప్పుడు ఆన్లైన్ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అర్హులైన వాళ్లందరూ ఇప్పుడు దరఖాస్తులు చేసుకున్న రిసిప్ట్ కూడా ఇవ్వడం లేదని అధికారులను నిలదీయడం జరిగింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులను ఇందిరా మహిళలను లబ్ధిదారులకు త్వరగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రమేష్ వార్డ్ డివిజన్ అధికారి సాయికిరణ్, వార్డ్ సూపర్వైజర్ ఇంద్రసేనారెడ్డి, ఆశా వర్కర్ కవిత మహిళా గ్రూప్ సభ్యులు సిర్ల హిల్స్ తిరుమల హిల్స్ ప్రగతి హిల్స్ కాలనీల ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

★కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 23): అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేయనున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, ఆహార భద్రత కార్డులు ఎంపిక ప్రకియలో భాగంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ గురువారం మండలంలోని అగర్‌మియాగూడలో నిర్వహించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించడంతో రాజిపడబోదని. కాంగ్రెస్ పాలన హయంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో త హసీల్దార్ కె.గోపాల్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందుతాయని జాబితాలో పేరు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి వి.శ్రీధర్‌రెడ్డి, ఏఈవో నర్మద, టీఏ, రవిందర్, జి.కిరణ్ కుమార్‌రెడ్డి, ఈ.శ్రీధర్‌రెడ్డి, మహిపాల్, జి.కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : ప్రజలకు నిరంతరం విలువైన వార్తలను అందిస్తూ సూర్యపత్రిక సేవలు అందిస్తుందని వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీ.విష్ణువర్ధన్ అన్నారు. గురువారం సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను బీ.విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీ.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు విలువైన సమాచారాన్ని అందించేందుకు సూర్యపత్రిక ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. క్యాలెండర్‌ను ఆవిష్కరించడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ప్రతినిధి అంకం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు ఏమైనవి...?

▶▶ రేవంత్ సర్కార్‌కు మతిమరుపు అనుకుంటా.. ▶▶ లోకల్ బాడీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఇది ఎన్నికల స్టంట్ మాత్రమే

▶▶ మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి








బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 23):ఇచ్చిన హామీ నెరవేర్చే వరకు అప్లికేషన్ పెడుతూనే ఉండండి అని ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు నాలుగు కోట్ల 42 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్లు కార్పొరేషన్ అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి గురువారంప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...పలు డివిజన్1వ ,2వ ,3వ ,4వ ,15వ ,16వ ,20వ ,39వ ,40వ ,41వ డివిజన్లో నాలుగు కోట్ల 42 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఇట్టి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులన్నీ ఆదేశించారు. వార్డు సభలలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నిసార్లు అప్లికేషన్లు ఇవ్వాలిని పలువురు నిరుపేదలు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కారు కు మతిమరుపు అనుకుంటా.. ప్రజలు గతంలో ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయి అని సూటిగా ప్రశ్నించారు..?లోకల్ బాడీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఇది ఎన్నికలస్టంట్ మాత్రమే అని అన్నారు. ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చ వరకు తెలంగాణ ప్రజలు అప్లికేషన్ పెడుతూనే ఉండండి అని స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, ఏనుగులా అనిల్ కుమార్ యాదవ్, బోక్క రాజేందర్ రెడ్డి, మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి, పద్మ అంజయ్య,రేఖ లక్ష్మణ్, మాధురి రమేష్, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీత మరియు నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం వెల కట్టలేనిది

లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 23): దాతల సహకారం వెలకట్టలేదని లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు ఆధ్వర్యంలో క్లబ్ కోశాధికారి కె.వెంకటేశ్వర్లు, కే.సత్యనారాయణల సౌజన్యంతో వారి తండ్రి కుంచ కూరి జనార్ధన్ గుప్త జ్ఞాపకార్థంగా నేదునూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరీయల్ అందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేంద్రకుమారెడ్డి మాట్లాడుతూ... పేద,మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి దాతలు సహకారం ఎంతో అవసరమని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు, ఆటలల్లో రాణించి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టతలు తీసుకరావాలని సూచించారు. పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియ మాట్లాడుతూ...దాతల సహకారంతో పాఠశాలలో అవసరమైన సేవలను సమకూర్చుకుంటామని ఈసందర్భంగా దాతల సహాకారం అభినందనీయమని పేర్కొన్నారు.వెంకటేశ్వర్లు గుప్త మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మా తండ్రి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలో ఆటవస్తువులు, దేశభక్తుల చిత్ర పటాలు, వివిధ వస్తువులు విధిగా అందించడం జరుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,బీజేపీ సీనియర్ నాయకుడు రమేష్, పీడీ ఎల్.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష

మొదటిపేజీ తరువాయి...

బీసీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. బొంరాస్‌పేట్, గుండుమాల్ మండలాల్లో చేపట్టే సమీకృత పాఠశాల భవనాలను వారం రోజుల్లో చేపట్టాలన్నారు. ఆర్అండ్‌బీ ద్వారా చేపట్టే పనులు, వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంబంధించిన పనులను కూడా త్వరలో ప్రారంభించాలని సూచించారు. అనంతరం వెటర్నరీ, వైద్య కళాశాల మ్యాప్‌లను పరిశీలించారు. సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్‌లు ఉమాహారతి, గరిమ నరుల, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, నారాయణపేట ఆర్‌డీవో రాంచందర్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఎస్ఈ వసంత్‌నాయక్, ఈడబ్ల్యూ ఐడీసీ ఈఈ వైవి.రాంకుమార్, డీఈ రాజు, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు, డీఈలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సాగిన ప్రజాపాలన గ్రామసభలు...

● ప్రజాపాలన జాబితాలో పేర్లులేనివారు మరోసారి దరఖాస్తు చేసువాలని సూచించిన అధికారులు

● 1277 దరఖాస్తుల స్వీకరణ



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(జనవరి 23)ః తాండూరు మండల పరిధిలోని గ్రామాల్లో మూడో రోజు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు ప్రశాంతంగా కొనసాగాయి. గురువారం మండలంలోని బెల్కటూర్, చెనిగేషప్పూర్, చింతామణి పట్నం, గౌతాపూర్,ఐనెల్లి, సంకిరెడ్డిపల్లి, వీరారెడ్డిపల్లి, నారాయణపూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారి పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. తాండూరు మండల పరిధిలోని ప్రజాపాలనలో నిర్వహించిన 8 గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం 311, రేషన్ కార్డుల కోసం 696, రైతు భరోసా కోసం 57, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 213 మొత్తం 1277 దరఖాస్తులను గ్రామసభలో చేసుకున్నట్లు తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. ప్రజాపాలన గౌతాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్నె నాగప్ప, మండల పంచాయతీ ఇన్‌చార్జీ అధికారి ఆనందారావు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. సాగుకు యోగ్యం కాని భూములను సాటిలైట్ మ్యాప్ ద్వారా గుర్తించడం జరిగిందని కార్యదర్శి ఫక్రోజీ తెలిపారు. ఈ గ్రామసభలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా తదితర విషయాలపై ప్రత్యేకాధికారి నాగభూషణం సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ఫక్రోజీ, ఏపీవో నరోత్తంరెడ్డిలు గ్రామసభలో చదివి వినిపించారు. మరికొంతమంది జాబితాలో పేర్లురాని వారు అక్కడే ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారి నాగభూషణం సూచించారు. కొందరి పేర్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వచ్చాయని అటువంటి పేర్లను తొలగించొద్దని మాజీ సర్పంచ్ రాజప్పగౌడ్ పేర్కొన్నారు. బెల్కటూర్‌లో నిర్వహించిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి పార్వతమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించగా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల కోసం కొందరు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం అర్హులుగా ఉన్న వారందరినీ గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తుందని పంచాయతీ కార్యదర్శి పార్వతమ్మ పేర్కొన్నారు. చెనిగేష్పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి వీరేశం ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్నారు. అర్హులుగా ఉన్న వారిని ప్రభుత్వం గుర్తించి పథకాలను అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023 సంవత్సరంలో భూమిలేని నిరుపేదలు ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారినే గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజప్పగౌడ్, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, సాయిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, మల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ జర్నప్ప, వెంకటేశం, రాజుగౌడ్, సంగప్ప,పంచాయతీ కార్యదర్శులు సరిత, అశోక్, అంబిక తదితరులున్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

● కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి

కొడంగల్, జనవరి 23 (మేజర్ న్యూస్): ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి అన్నారు. గురువారం రుద్రారంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను భయాందోళనకు గురి చేసేందుకు, దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రజలు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు అన్నారు. పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, నరేశ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

● మండల కాంగ్రెస్ నాయకులు

● తుపాకుల తండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేతలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని తుపాకుల తండాలో సీసీ రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధి నిర్లక్ష్యం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి గిరిజన తండాకు రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భరత్ కుమార్ రెడ్డి, తమ్మలి రామచంద్రయ్య, స్థానిక నాయకులు వినోద్ కుమార్, విష్ణు నాయక్, శంకర్ నాయక్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా నగర్ బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుంది

● రౌడిజం చేసిన వ్యక్తులపైనే ఈటెల చెయ్యి చేసుకున్నారు ● బీజేపీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 23) : ఏకశీలా నగర్ బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల ఏకశిలా నగర్ వెంచర్‌లో గురువారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసని విలేకర్ల సమావేశంలో బాధితులతో కలసి ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, అధికారులు, పోలీసులు ఏకశీలా నగర్ భూ యజమానిగా చెప్పుకుంటున్న వెంకటేశ్వర్ రావుకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. ఎంపీ ఈటెల రాజేందర్ రౌడీజం చేసిన వారిపై చెయ్యి చేసుకుంటే, మా సెక్యూరిటీపై దాడిచేశారని ఎంపీతో పాటు బీజేపీ పార్టీ నాయకులపై కేసులు పెట్టిన పోలీసులు, 40 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ప్లాట్లలో ఇండ్లుకట్టుకుంటే వారిని భయ బ్రాంతులకు గురిచేస్తున్న గుండాలపై బాధితులు పిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సెక్యూరిటీగా చెప్పుతున్న వ్యక్తులు ఎలాంటి వారు అనేది వారి నేరా చరిత్ర చెప్పుతుందని, ఇలాంటి వ్యక్తులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫోటోలు దిగడం వారి వెనుక ఎవరు ఉన్నారనేది స్పష్టమైతుందని అన్నారు. శ్రీనివాస్ అనే బాధితుడు తన ప్లాట్‌లో 30లక్షల బ్యాంక్ రుణం తీసుకొని ఇళ్ళు నిర్మించుకుంటే అర్ధరాత్రి వెంకటేశ్వర్ రావు అనుచరులు కూల్చివేయడం, దానిపై పోలీసులు మొక్కుబడిగా కేసులు నామోదు చేయడం చూస్తుంటే పోలీసులు ఎవరి పక్షం ఉన్నారో అర్ధమైతుందని అన్నారు. వందల మంది ప్లాట్ల బాధితులు సమావేశంలో పాల్గొంటే వెంకటేశ్వర్ రావు మీడియా ద్వారా ప్లాట్లు ఇస్తామని రియల్ బ్రోకర్లను వేసుకొని వెంచర్‌లో రాజకీయం చేస్తున్నారని అనడం సిగ్గు చేటు అని, సదర్ బిల్డర్ అక్రమాలు అంతా ఇంతకాదని, ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, వివాధాలలో ఉన్న భూములు తీసుకోని అధికారుల అండదండలతో రియల్ వ్యాపారం చేస్తున్న వ్యక్తి అని ఆరోపించారు. బాధితులు ఐక్యతతో ముందుకు సాగాలని, మీకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని, ఎంతటీ పోరాటానికైన మీ వెంట బీజేపీ ఉంటుందని తెలిపారు. అధికారులు సామాన్య పేద మధ్య తరగతి వ్యక్తులకు అన్యాయం చేసే విధంగా పోలీసులు, ఇతర అధికారులు వ్యవహరించిన వారి కార్యలయాల ముందు ధర్నాకైన సిద్ధమని, చివరికి ముఖ్యమంత్రి ఇంటి ముందు కూర్చోవాడానికై వేనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఏకశీలా నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివారెడ్డి, నాయకులు గొబ్బిరి మణ్యం, బాధితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ఒరిగిందేమీ లేదు

● బిజెపి జిల్లా నాయకులు విలాసాగరం సుదర్శన్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 23)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల వద్ద పథకాల పేరిట దరఖాస్తులు తీసుకోవడం మూలంగా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు విలాసాగరం సుదర్శన్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి నేటికీ సంవత్సరం దాటి కొన్ని నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు 6 గ్యారంటీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు కానీ గ్రామ సభలు పెట్టి ప్రజల సమయం వృధా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల రూ 2500 రూపాయలు, నిరుద్యోగ భృతి నెలకు రూ 4 వేలు, ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చారు, నిరూపించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని అని అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

● ప్రత్యేక అధికారి, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23)ః అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని ప్రత్యేక అధికారి, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి అన్నారు. గురువారం మండలపరిధిలోని చిన్న కొల్కుంద గ్రామంలో ప్రజా పాలన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి మాట్లాడుతూ... వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. వెరిఫికేషన్ జాబితాను గ్రామ,వార్డు సభలలో సభ్యులకు వినిపించామన్నారు. అర్హత ఉండి జాబితాలో పేరు లేని వారి గురించి సభలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి, కార్డులో మార్పులు, చేర్పుల కోసం ప్రజాపాలన కార్యక్రమం సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న జాబితాను సిద్ధం చేశామన్నారు. జాబితాలో అభ్యంతరాలు ఉంటే సభలలో ఏర్పాటుచేసిన కౌంటర్లలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లిస్టులో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. గ్రామ వార్డు సభలలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు కూడా ఆందోళన చెందకుండా ఉండాలని, దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కొనింటి సురేష్, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, గ్రామకార్యదర్శి సుమిత్ర, ఏఈఓ పెంటయ్య, టీఏ గంగయ్య, ఎఫ్ఏ భుజంగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి

● డిషనల్ కలెక్టర్ సుధీర్



గ్రామసభలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సుధీర్.



పాల్గొన్న లబ్ధిదారులు గ్రామస్తులు.

కోటపల్లి,మేజర్ న్యూస్ (జనవరి 23): ప్రభుత్వం నుండి అమలవుతున్న ప్రతి పథకము అర్హులకు అందుతుందని అడిషనల్ కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం కోటపల్లి మండల కేంద్రంలో జరిగిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రస్తుతానికి ఉన్న లిస్టులో పేర్లు రానివారు, అందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాతే అర్హులను గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో.. మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య, కోటపల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, కోటపల్లి తాసిల్దార్ శ్రీనివాస్, పోలీస్ అధికారి గఫర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు శివానందం, వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దినేష్ కుమార్, మాజీ మత్స్యశాఖ కోటపల్లి అధ్యక్షులు నక్కల బందయ్య, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ చిత్ర శేఖర్, మాజీ ఉప సర్పంచ్ రియాజ్, వార్డు మెంబర్ ఉప్పరి రమేష్ ,చాకలి రమేష్, నాయకులు గ్రామస్తులు బండి నరసింహులు, ఉప్పరి చిన్న యాదయ్య, మల్ రెడ్డి, పెద్దెల్లి నరసింహులు, మాజీ సర్పంచ్ శెట్టి కృష్ణ, ఇసముద్దీన్, సంకు బాలయ్య, గడ్డ కింది కిష్టయ్య, యాదయ్య, సత్తార్,శిరాజ్, హైమద్, అక్రమ్, అమీన్, అజీమ్, ఖురేషి తాహెర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర స్ఫూర్తి ప్రదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్

● బిసి జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి




నివాళులు అర్పిస్తున్న నేతలు

తాండూరు మేజర్‌న్యూస్ (జనవరి 23)ః నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒక భారతీయ జాతీయ వాది మరియు భారతదేశపు అత్యంత ప్రజాదరణ పొందిన స్వతంత్ర సమరయోధుల్లో ఒక్కరని స్వతంత్ర స్ఫూర్తి ప్రదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిసి సంఘం జాతీయ వర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి అన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక నేతాజీ చౌక్ లో నేతాజీ గురుదేవ్ గురుకుల్ స్కూల్ యజమాన్యం ఆధ్వర్యంలో సఎవవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

తాండూర్ పట్టణంలో గత మూడు దశాబ్దాలు క్రితం నేతాజీ యువజన సంఘం వారు ఏర్పాటు చేసిన విగ్రహం వారి నేతృత్వంలోనే కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఈ మధ్య కాలంలోనే పట్టణానికి చెందిన కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ నేతాజీ గురుకుల్ స్కూల్ సంబంధించిన విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వేషధారణలో వచ్చి వారికి నివాళులర్పించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా కౌన్సిలర్ సోమశంకర్ విద్యావేత్త పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ... నేతాజీ కలలుగన్న దేశాన్ని మనము నిర్మించే విధంగా ముందుండాలని కోరారు. అలాగే ఆజాద్ ఇందు ఫోజ్ ఏర్పాటు చేసి స్వతంత్ర ఉద్యమంలో ప్రథమ పాత్ర పోషించారని యువత స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనేందుకు ఉత్తేజకరమైన ప్రసంగాలు చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు రామకృష్ణ, శివకుమార్, బిసి రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్, బీసీ సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్, యువ నేతలు జుంటుపల్లి వెంకట్ వెంకటేష్ వివేక్ తదితరులు పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు.

# మూడవ రోజు ప్రజాపాలన గ్రామ సభలు

● 35 గ్రామ పంచాయతీల నుంచి నాలుగు పథకాలకు 3145 దరఖాస్తులు ● జాబితాలో నేని అర్హులు దరఖాస్తు చేసుకోవాలి : డీపీఓ సురేష్ మోహన్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 23): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చివరిరోజు అక్కడక్కడ చిన్న ఆందోళనలు మినహాయించి ప్రశాంతంగా ముగిసాయి. 21 నుండి ప్రారంభమైన ప్రజా పాలన గ్రామ సభలలో గురువారం వరకు 35 గ్రామ పంచాయతీలలో జాబితాలో లేని వారు నుంచి రేషన్ కార్డులు 2088, ఇందిరమ్మ ఇల్లు 712, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 304, రైతు భరోసా 41 మొత్తం 3145 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సరిత తెలిపారు. గురువారం క్లస్టర్ ఇంచార్జీ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన మండలంలోని కందుకూరు, కొత్తగూడ, సరస్వతిగూడ, దాసర్లపల్లి, దాసర్లపల్లి తండా, తిమ్మాపూర్, మాదాపూర్, ముచ్చర్ల, సాయిరెడ్డి గూడ, నేదునూరు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. సరస్వతిగూడ గ్రామ సభలో డీపీవో సురేష్ మోహన్ పాల్గొని మాట్లాడుతూ...ప్రభుత్వం అందించే పథకాల జాబితాలో పేరు లేని వారు అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు,ఇందిరమ్మ కమిటీలు, ప్రజలు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యత

● 4.50 కోట్లతో జల్‌పల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

● ఒక్కొక్క వార్డుకు 15 లక్షలు

● ఇదే ఆఖరి కౌన్సిల్ సమావేశం కావచ్చు : కమిషనర్




జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 23):
జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేందుకు వార్డు కౌన్సిలర్లు కృషి చేయాలని జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది అధ్యక్షతన, కమిషనర్ బి వెంకట్రామ్ ఆధ్వర్యంలో గురువారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మొత్తం మున్సిపాలిటీ అభివృద్ధికి 4.50 కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్లు ప్రారంభించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. ప్రతి వార్డుకు 15 లక్షల చొప్పున కేటాయించగా, ఫిబ్రవరిలో జరిగే గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతరకు 3 లక్షలు కేటాయించడం జరిగిందని, అందుకుగాను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. అయితే మున్సిపాలిటీ కౌన్సిలర్ల పదవీకాలం ముగియడంతో ఇదే ఆఖరి కౌన్సిల్ సమావేశం కావచ్చని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, మేనేజర్, ఆర్ వో, డిఈ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలలో పాల్గొన్న ఐజిపి, ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఐజిపి సత్యనారాయణ

వికారాబాద్ జిల్లాప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 23)ః తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఆదేశాల మేరకు ముల్టీ జోన్ -2 ఐజిపి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి దుద్యాల మండలం లోని హకీంపేట్ గ్రామంలో గ్రామ సభలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ బొంరాస్ పేట్ మండలం లోని తుంకి మెట్ల గ్రామం లో కూడా గ్రామ సభకు హాజరైనారు.

# చందన బ్రదర్స్ ఎదుట ఉద్యోగుల దర్నా




చందన బ్రదర్స్ ముందు దర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(జనవరి 23): పట్టణంలోని పరిగిరోడ్డులో గల చందన బ్రదర్స్ ముందు గురువారం అందులో పనిచేసే ఉద్యోగులు మెరుపు దర్నాకు దిగారు. షాపులో పనిచేసే ఉద్యోగులకు చెందిన ద్విచక్రవాహనాలు పార్కింగ్ స్థలం నుండి దొంగతనానికి గురై రోజులు గడుస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడంతో చేసేదేమి లేక తోటి ఉద్యోగులతో కలిసి దర్నా చేపట్టారు. షాపులో పనిచేస్తున్న కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన శ్రీనివాస్, మరో ఉద్యోగి గణేశ్‌కి చెందిన ద్విచక్రవాహనాలు ఈ నెల 11 న చోరీకిగురయ్యాయి. కాగా సిసి పుటేజి ని పోలీసులకు అందించి తమ వాహనాలు లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని పలు మార్లు యాజమాన్యాన్ని కోరినా పట్టించుకోకపోవడంతో దర్నా చేపట్టినట్లు తెలిపారు. చోరీకి గురైన రెండు ద్విచక్ర వాహనాల్లో ఒకటి అన్నారం గ్రామం వద్ద పూర్తిగా ద్వంసమై కనిపించగా మరో బైక్ జాడ తెలియరాలేదు. షాపింగ్ కాంప్లెక్స్ యాజమాన్యం సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ఉంటే తమ వాహనాలు చోరీకి గురయ్యేవి కావని, ఒక వేళ దొంగతనం జరిగినా నిందితులు దొరికిపోయేవారని వాపోతున్నారు. పది రోజులుగా ద్విచక్ర వాహనాలు లేకపోవడంతో నిత్యం ఉద్యోగానికి రావడానికి ఆలస్యం అవుతుందని, దీంతో యాజమాన్యం తమను వేదిస్తుందని తెలిపారు. ఈ విషయమై చందన బ్రదర్స్ హెచ్‌ఆర్ స్పందించి యాజమాన్యంతో మాట్లాడి ఈ నెల 28 వరకు సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఉద్యోగుల పని గంటలను తగ్గించాలనే డిమాండ్‌ను యాజమాన్యం దృష్టికి తీసుకువెలతానని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ఉద్యోగులు దర్నా విరమించారు.

# మరికల్ గ్రామంలో మెడికల్ క్యాంపు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః
వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ కృష్ణ,మల్లికార్జున్ ఆదేశానుసారం, మెడికల్ ఆఫీసర్ డా.రఫిక్, శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోగల మరికల్ గ్రామంలో ఎసిఎఫ్- ఎక్స్ రే మెడికల్ క్యాంపును నిర్వహించారు. మొత్తం130 మందికి ఎక్స్రే పరీక్షలు, 13 మందికి కళ్ళ పరీక్షలు చేయడం జరిగిందని అదేవిధంగా ఆరోగ్య సమస్యలు ఉన్న అనుమానితులను డాక్టర్లను సంప్రదించాలని డా. శ్రీజ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకటాచారి, ఎంపీఓ బద్రు, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, దామోదర్ రెడ్డి, ఎన్.శివకుమార్, పాండురంగయ్య, సత్య కుమార్, కృష్ణాజి,వైద్య సిబ్బంది శరభలింగం, శ్రీనివాసులు, విజయ జయశీల, భవాని సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరిగే వరకు పోరాటం ఆగదు

## ● హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం



సమావేశంలో మాట్లాడుతున్న కడుమూరు ఆనందం

పూడుర్ మేజర్ న్యూస్ (జనవరి 23): మాదిగ రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణ సాధించేవరకు పోరాటం ఆగదని హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం అన్నారు. గురువారం మండల పరిధిలోని మన్నెగూడలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మార్పీఎస్ లక్ష డప్పులు -వేల గొంతుల కార్యక్రమానికి సమీక్ష సమావేశం నిర్వహించారు. మాదిగల న్యాయమైన కోరిక వర్గీకరణకు సంఘీభావంగా దరువు అంజన్న మోహన్ బైరాగిలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా ఆది జాంబవంతుని వారసులైన మాదిగలు ఎంతో వెనుక బతుకుతున్నారని అన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణతో దళితవాడ బతుకుల్లో వెలుగులు నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక నిరంతర పోరాటమని వ్యాఖ్యానించారు. ఈ పోరాటంలో ఎందరో వీర మరణం చెందారని వారి మరణం వృధా కాదని త్వరలో జరగబోయే ఎస్సీ వర్గీకరణకి తార్కానమని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ చేయడం సమంజసం అని చెప్పిన, కమిషన్లు సైతం ఎస్సీ వర్గీకరణ జరగాలని పేర్కొన్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఎస్సీ వర్గీకరణను అధికారికంగా ప్రకటించాలని ఆయన కోరారుజేఏసీ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ.. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామిక హక్కుని దానిని అమలు చేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. పోరాటం చివరి దశకు వచ్చిందని దానిని ప్రభుత్వాలు అధికారికంగా అమలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారుఅనంతరం మాజీ కోఆప్షన్ సభ్యులు హన్వార్ అలీ పూడిగుర్తి మాజీ సర్పంచ్ గోపాల్ ఏబిసిడి వర్గీకరణకు సంఘీభావంగా తన మద్దతుమ తెలిపారు. మాదిగల న్యాయమైన కోరికను నెరవేరాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ,డాక్టర్ రమేష్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ రామన్న మాదిగ, అశోక్ మాజీ సర్పంచులు శ్యామ్ కుమార్, సిహెచ్ నరసింహ, రాములు, మాజీ జడ్పిటిసి వెంకటయ్య, ముక్కంటి నీరటి నర్సింలు, జగన్, నల్లోల, అనంతయ్య మొగ్రీ సత్తయ్య, బందయ్య, కండ్లపల్లి బాలయ్య, గోపాల్, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

# అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## ● ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన కాంగ్రెస్‌కే సాధ్యం
## ● ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 23): మండలం పరిధిలోని బెన్నూర్ గ్రామంలో నూతనంగా నిర్మించే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే దక్కు తాయని ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. బెన్నూర్, సంగెంఖుర్దు, రాఘవపూర్, కమల్ పూర్, గ్రామలలో నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, పథకాలలో పైరవీలకు అవకాశం లేదన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తారని ఇది నిరంతరం ప్రక్రియ అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ ఎంపీడీవో కార్యాలయం, కార్యదర్శి వద్ద దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేద న్నారు. ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ శ్రీధర్, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు జెక్కేపల్లి అమృతప్ప, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశం సీనియర్ నాయకులు గురురాజ్ జోషి,హన్మంత్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొగులయ్య, రాజు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

## ● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 23): పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రజాపాలన వార్డు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. ఎవరు కూడా అపోహలు నమ్మవద్దని అధికారులు సూచించిన సూచన ప్రకారమే నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలన్నారు తద్వారా గ్రామాలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, పాంబండ ఆలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తహసిల్దార్ మురళీధర్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, ఎంపీఓ భాస్కర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంచందర్ నాయక్, భరత్ కుమార్ రెడ్డి, తమ్మలి రామచంద్రయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పాత కొడంగల్‌కు బీటీ రోడ్డు పనులు ప్రారంభం

కొడంగల్, జనవరి 23 (మేజర్‌న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్‌కు బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందన్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాండునాయక్, శివశంకర్, మోహన్ తదితరులు ఉన్నారు.



# 'లక్ష డప్పులు, వేయి గొంతుకల'కు మద్దతు ఇద్దాం

## ● బీసీ నాయకుడు దరువు అంజన్న



కొడంగల్, జనవరి 23 (మేజర్ న్యూస్): ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ ఆధ్వర్యంలో చేపట్టే లక్ష డప్పులు, వేయి గొంతుకలు మహాప్రదర్శనకు బీసీలు గా మద్దతు ఇద్దామని బీసీ నాయకుడు దరువు అంజన్న పిలుపునిచ్చారు. గురువారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన సంఘీభావ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటి వరకు వేసిన అన్నీ కమిషన్‌లు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరగాల్సిందే అని చెప్పినప్పటికీ, సుప్రీం కోర్టు సైతం ఆగస్టు 1 నుంచి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని తీర్పు ఇచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటి వరకు అమలు చేయకపోవడంతో హైదరాబాద్‌లో చేపట్టనున్న లక్ష డప్పులు, వేయి గొంతుకల మహాప్రదర్శనకు బీసీలుగా తరలి రావాలని కోరారు. ఉద్యమకారుడు, కవి మోహన్‌బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని, ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. మహా ప్రదర్శనకు ఎస్టీ, బీసీలు, ఓసీలు సైతం మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. సమావేశంలో బీసీ సేన వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, కన్నోజు గోవర్ధన్‌చారి, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, యం.శ్రీనివాస్, లక్ష్మప్ప, మల్లేశ్ యాదవ్, చిన్నయ్య, లాలప్ప పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్




కొడంగల్, జనవరి 23 (మేజర్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులై న ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం మంజూర్ చేస్తుందని తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ అన్నారు. గురువారం కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 21 నుంచి 24 వరకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో చదివే జాబితాలో పేర్లు రాని వారు ఎవరు ఆందోళన చెందకుండా ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, నరేశ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. ఆలేడ్, అంగడిరైచూర్, పర్సాపూర్, ప్యాలమద్ది, రావుల్‌పల్లి, కస్తూర్‌పల్లి, ఖాజఅహ్మద్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రత్యేకాధికారులు సారంగపాణి, రాంరెడ్డి, ఎంపీడీవో ఉషశ్రీ, ఎంపీవో జైపాల్‌రెడ్డి, రవికిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- మాజీ ఎంపిటిసి, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి బొద్రమోని నర్సింహ
- గ్రామసభలో ఎంపిడివోకు వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 23) : గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ గురువారం ఆగపల్లి గ్రామసభలో ఎంపిడివో బాలశంకర్ కు మాజీ ఎంపిటిసి, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి బొద్రమోని నర్సింహ ఆధ్వర్యంలో గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొద్రమోని నర్సింహ మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ పథకానికి సొంత ఇంటి స్థలం కలిగి ఉండాలనే నిబంధన ఉండడంతో , గ్రామంలో చాలా మంది నిరుపేదలకు సొంత ఇంటి స్థలం లేకపోవడంతో, ఇందిరమ్మ ఇల్లు తమకు దక్కవని ఆందోళన చెందుతున్నారని, గ్రామంలోని నిరుపేదలు గజం స్థలం కూడా కొనలేని స్థితిలో వారు ఉన్నారని తెలిపారు. అలా కాకుండా గ్రామంలోని సర్వే నంబర్ 128లో గల 7-26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అందులో గజం స్థలం నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తే పేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శేఖర్, కసరమోని రవి, కంభాలపల్లి దేవయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్లవెల్లి లో గ్రామసభ రసాభాస

## అర్హుల పేర్లు రాలేదంటూ టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం



యాచారం, మేజర్ న్యూస్ ( జనవరి 23 ): సంక్షేమ పథకాల అమలు పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, అనర్హులకు, తమ పార్టీకి సంబంధించిన వారికే పట్టం కడుతుందని, అధికారులు విలువరించిన లిస్టులో అన్ని అనర్హుల పేర్లు ఉండడమే నిదర్శనమని టీ ఆర్ ఎస్ నాయకులు మండిపడ్డారు. గురువారం ప్రజా పాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా నల్లవెల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లవెల్లి ప్రజలు పెద్ద ఎత్తున గ్రామ సభకు హాజరయ్యారు. లబ్ది దారుల లిస్టు పరిశీలించిన ప్రజలు, టీ ఆర్ ఎస్, వామ పక్ష నాయకులు లబ్ధిదారుల ఎవరు అర్హులు లేరని, ఇల్లు ఉన్నవారికి, భూములు ఉన్నవారికి, సాగు చేయని వారికి సంబంధిత పథకాల్లో పేర్లు వచ్చాయని అధికారులను ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులు ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే లిస్టులో పేరు వచ్చినవారు టిఆర్ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగారని టీ ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. అంతలోనే అర్హత కలిగి లిస్టులో పేరు రాని ప్రజలు ఆగ్రహంతో సభను రసాభాస చేశారని, అర్హత కలిగిన వారంతా ఆందోళన చెంద వద్దని, మీకు తోడుగా మేము ఉన్నామని టిఆర్ఎస్ నాయకులు భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా తమ పోరాటం చేస్తామని టిఆర్ఎస్ నాయకులు ప్రజలకు హామీ ఇవ్వడంతో శాంతించారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు అర్హులైన అందరి పేర్లు లిస్టుగా రాసి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ జిల్లా రాములు, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రవి గౌడ్, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఓరుగంటి యాదయ్య గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు గండికోట యాదయ్య, మాజీ రైతు కన్వీనర్ పాలకూర్ల లక్ష్మిపతి గౌడ్, పొనగంటి మోహన్, టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు పోలేపల్లి కిషన్, బుచ్చిరెడ్డి, గిరి జంగయ్య,,యువకులు శ్రీను,బాయికాడి రాజు,బాయికాడి చిన్న రాజు, మహేష్, కమలాకర్, మధుకర్, శివ,పంబాల అబ్బి తదితరులు పాల్గొన్నారు.

# కీ.. శే. రామిడి కళావతి 17వ వర్ధంతి

- మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో 150 మందికి అన్నదాన విశేషం
- అల్మాస్గూడ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 23): భారత రాష్ట్ర సమితి బి ఎం సీ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి మాతృమూర్తి (రామిడి కళావతి) 17వ వర్ధంతి వేడుకలు. అల్మాస్గూడ గ్రామంలోని స్మశాన వాటికలో సొంత నిధులతో షెడ్డు నిర్మాణం చేసి గురువారం రామ్ రెడ్డి తండ్రి రామిడి ప్రతాపరెడ్డి చేతుల మీదగా షెడ్ ను ప్రారంభించారు. అనంతరం మాతృదేవోభవ అనాథాశ్రమంలోని అనాథలకు 150 మందికి మూడు క్వింటాల బియ్యం పంపిణీ చేసి మధ్యాహ్నం అభాగ్యులకు అన్నదానంతో ఆకలి తీర్చిన రామిడి రామిరెడ్డి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు స్థానిక కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు రామిడి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్లో మూడో రోజు వార్డు సభ



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 23): తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలను ననుసరించి 21 నుండి 23 వరకు గ్రామ వార్డుల సభలు విజయవంతంగా కొనసాగాయని కార్పొరేషన్ అధికారులు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడోరోజు వార్డు సభలు 6,7, 13, 20, 21, 27, 28, 34,35, 41, 42 డివిజన్లో వార్డుల సభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేటర్లు అధ్యక్షత వహించి ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇంద్రమ్మ ఇండ్లు, ఇంద్రమ్మ రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రకటిస్తుందని తెలిపారు. గతంలో ప్రజా పాలన భాగంగా అప్లై చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం తొందరగా ఇవ్వాలని కోరారు.ఎవరైనా దరఖాస్తు చేసుకోలేని వాళ్ళు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని కార్పొరేషన్ కమిషనర్ ఎం జ్ఞానేశ్వర్ మేనేజర్ ప్రజా ప్రతినిధులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్, మేనేజర్ ఆర్వో వార్డుల ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నేటి తరానికి మార్గదర్శి ప్రేమ కుమార్...

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :స్వాతంత్ర పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచాడని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి జనసేన పార్టీ ఆఫీస్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో ముఖ్యంగా చెప్పుకునే పేరుల్లో సుభాష్ చంద్రబోస్ ఒకరని అన్నారు. తన పోరాట పట్టిన ,తెగువతొ దేశాన్ని కాపాడుకోవాలంటే అహింస ఒక్కటే మార్గం కాదు , పోరాటాలుకూడా చేయాలి అని అన్నారన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పి వెంకటేష్ , అడ్వైజర్ మన్నె యాదగిరి ఆధ్వర్యంలో మూసాపేట్లో ఏర్పాటుచేసిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు




గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 23) : స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన మహానీయుడు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన యోధుడు, ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో మాతృభూమికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ధీరుడు మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వకుమారస్వామి అన్నారు. గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్క్లబ్ ఆధ్వర్యంలో మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ నేతాజీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి క్లబ్ ప్రతినిధులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బోష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీంతో పాటు క్లబ్ సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి విద్యార్థులకు బిస్కెట్, కేక్, అరటిపండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గొంత్యాల శ్రీనివాస్, కళ్ల కిషోర్రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు, మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో పాల్గొన్న కౌన్సిలర్ అమరేందర్రెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 23) : గ్రామసభల ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు చొరవతో పని చేస్తున్నట్లు కౌన్సిలర్ అమరేందర్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన గ్రామసభలో పీఏసీఎస్ చైర్మెన్ కృష్ణతో కలిసి కౌన్సిలర్ అమరేందర్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అమరేందర్రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారని వివరించారు. గత పాలకులు పదేళ్లల్లో ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఏవీ లేవని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గన్నయ్య, నర్సింహ్మా, పీఏసీఎస్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ ఏఈ శ్రీనివాస్, వార్డు అధికారులు రాకేష్, బిల్ కలెక్టర్ రవీందర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 23) : గత పాలకులు పదేళ్ల కాలంలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపురం టింకురెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంతో బీజేఎంసీ పరిధిలోని హైదర్షాకోట్ సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు టింకురెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను మోసపూరిత మాటలు చెప్పి మభ్యపెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీతో విసుగు చెందిన ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు సంవత్సర కాలం పూర్తి కాక ముందే పేదప్రజలకు రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను రేవంత్రెడ్డి ప్రభుత్వం అందజేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పొందిన లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన వైద్యాధికారులు

- వికారాబాద్‌లో సుడిగాలి పర్యనలు చేసిన భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకురాలు డాక్టర్ అనురాధ మెడోస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 23)ః జిల్లాలో పర్యటిస్తున్న భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకురాలు డాక్టర్ అనురాధ మెడోస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రాం అధికారులతో కలిసి వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అక్కడ విద్యను అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులకు వైద్య విద్యతో పాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేల మరియు ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి వైద్య విద్యార్థులకు కూడా వివరించాలని సూచించారు. అనంతరం పాలిటివ్ కేర్ విభాగాన్ని సందర్శించి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ అవసాన దశలో ఉన్న రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మహావీర్ వైద్య కళాశాలను సందర్శించి కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్ లతో వైద్య కళాశాలలో అందిస్తున్న సేవల గురించి మహావీర్ ఆస్పత్రిలో నిర్ధారించే టీబీ కేసులకు ఉచితంగా అందించే టీబీ మందులను అందించాలని, లేప్రసి కేసులను నిర్ధారిస్తే కేసు చుట్టూ ఉండే 50 ఇండ్లలో సర్వలేన్స్ నిర్వహించాలని, మహావీర్ ఆస్పత్రిలో జరిగే ప్రసవాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, జన్మించిన శిష్యులకు బర్త్ డోస్ వ్యాక్సిన్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి నెలవారీగా ఇండెంట్ పెట్టుకుని తీసుకోవాలని, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన కండోమ్, నోటి మాత్రలు లాంటివి ఉచితంగా అందించాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుండి ఎప్పటికప్పుడు వచ్చే అన్ని మార్గదర్శకాలను ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్య కళాశాలలతో పంచుకోవాలని సూచించారు అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ప్రోగ్రాం ఆఫీసర్లతో కలిసి మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ని కలిశారు. మూడు రోజుల పర్యవేక్షణలో జిల్లాలో పరిశీలించిన వివిధ అంశాలను మరియు అధికారులకు మరియు సిబ్బందికి తాను సూచించిన వివిధ అంశాల గురించి కలెక్టర్ గారికి తెలియచేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అపోహలు వద్దు

- సంక్షేమల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుంది
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్



మక్త వెంకటాపూర్‌లో..



పుర్సంపల్లిలో...

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్,పుర్సంపల్లి, మల్కాపూర్ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అయినా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఆహార భద్రత కార్డుల జాబితా కొరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లా డుతూ దరిద్రరేఖకు దిగువన ఉన్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అదేవిధంగా గ్రామసభలో చదివే పేర్లు ఫైనల్ లిస్టు కాదు ఇంకా రానివారు కూడా ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులు సమర్పిస్తే వారివి కూడా పరిశీలించి పథకాలు అందే విధంగా అధికారులు చూస్తారని అన్నారు. రానివారు ఎవరు కూడా అపోహ పడకూడదు ఈ సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతూ అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్,డిప్యూటీ తహసి ల్దార్, జూనియర్ అసిస్టెంట్లు,ఏఈఓలు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు గ్రామసభలలో పాల్గొన్నారు.



మల్కాపూర్‌లో...

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో గందరగోళం

- అర్హులందరికీ న్యాయం చేస్తామని అధికారుల హామీ
- కీసర మండలం యాద్గారిపల్లి గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపికపై తీవ్ర విమర్శలు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 23): కీసర మండలం, దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధిలోని యాద్గార్పల్లి గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రక్రియపై గందరగోళం చోటుచేసుకుంది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లేకపోవడం, నిజమైన అర్హుల పేర్లు లిస్టులో లేకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి దయార శ్రీనివాస్, ఇతర సభ్యులు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా 60 గజల ప్లాట్ పొందిన వారి పేర్లు లబ్ధిదారుల లిస్టులో ఉండటం, కానీ నిజమైన అర్హుల పేర్లు లేకపోవడం అన్యాయమని ఆరోపించారు. గ్రామంలో 250 దళిత కుటుంబాలు ఉన్నప్పటికీ, ఒక్క మాదిగ కుటుంబం పేరు కూడా లిస్టులో లేకపోవడం బాధకరమని తెలిపారు.

**చైర్మన్ గాలిగల్ల సాయిబాబా విజ్ఞప్తి:**
సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ గాలిగల్ల సాయిబాబా, మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ ని అభ్యర్థిస్తూ, లబ్ధిదారుల ఎంపికలో లోపాలను సరిదిద్దాలని, అర్హుల పేర్లు లిస్టులో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై దర్యాప్తు చేపట్టాలని కోరారు.సభలో సంబందిత అధికారులు స్పందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర సంక్షేమ పథకాలు అందుతాయని హామీ ఇచ్చారు. రేషన్ కార్డు, రైతు భరోస వంటి పథకాల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందని, ఎవరూ ఇబ్బందులు పడవద్దని తెలిపారు.

**గ్రామస్థుల డిమాండ్లు:** లబ్ధిదారుల ఎంపికను పునః సమీక్షించి, నిజమైన అర్హుల పేర్లు చేర్చాలి, ఎంపిక ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

**ప్రభుత్వంపై పేదల విశ్వాసం:** తెలంగాణ ప్రభుత్వం దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చెబుతున్న నేపథ్యంలో, గ్రామస్థులు ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రభుత్వం పారదర్శకతతో న్యాయం చేస్తుందన నమ్మకంతో పేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ సభలో సంబంధిత అధికారులు, యాదగిరి పల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గాలిగల శ్రీనివాస్, గండి నరసింహ, దాయరా ఐలయ్య, చిన్న, కొమ్ము అశోక్ , గాలిగల మహేష్, దాయరా అంజి, దాయర ప్రవీణ్ ,దప్పు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలియజేస్తున్న అలియాబాద్ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్

## అఖిల భారత రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులను కలిసిన గుర్క కుమార్ యాదవ్

శామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 23)ః అఖిల భారత రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులుగా చింతల రవీందర్ యాదవ్ ఇటీవలే ఎన్నికైన సందర్భంగా గురువారం అలియా బాద్ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్ వారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో మిసాల మల్లేష్ యాదవ్, శ్రీ హరి యాదవ్, బాబు యాదవ్ ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఏఎంసీ చైర్మన్ నరసింహులు యాదవ్
- మూడవ రోజు కొనసాగిన గ్రామ సభలు



కేశ్వా పూర్ గ్రామసభలో మాట్లాడుతున్న తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి

శామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 23)ః ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులకే అందుతాయని ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. మూడుచింతలపల్లి, శామిర్ పేట మండలాలలోని మురహరి పల్లి, యాడారం, తుర్కపల్లి, నాగిశెట్టిపల్లి, నారాయణపూర్, పోతారం, కేశవాపూర్ గ్రామాలలో గురువారం నిర్వహించిన గ్రామసభలకు హాజరయ్యారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయడమే గ్రామసభల ఉద్దేశం అని, జాబితాలో పేర్లు లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి తాసిల్దార్ వెంకట నరసింహ రెడ్డి, ఎంపీడీవో మమతా బాయి, ఎంపీఓ వినూత్న, ఆర్‌ఐలు రాజేశ్వరి, రాఘవ, ఏఈఓ రవి, పంచాయతీ కార్యదర్శు లు మండల విజయ్ కుమార్, మల్లికార్జున్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



మురహరి పల్లి గ్రామ సభలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

# నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం నేతాజీ : రాహుల్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(జనవరి,23):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని భాజపా యువ నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి నేతాజీకి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, "నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు దేశ స్వాతంత్ర్య పోరాటానికి నిలువెత్తు నిదర్శనం. ఆయన తన జీవితాన్ని దేశానికి అంకితం చేసి, యువతకు మార్గదర్శకుడయ్యారు. యువత నేతాజీ ఆశయాలను అనుసరించి దేశ భవిష్యత్తును కైవసం చేసుకోవాలి," అన్నారు. ఈ కార్యక్రమంలో పి. వెంకటేశ్వర రావు, కేశవ్ రెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, కె. వెంకటేశ్వర రావు, ఉద్దమర్రి సోమయ్య, నరేందర్ రెడ్డి, వామన్ రావు, సాయికిరణ్, అప్పి రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. **నేతాజీ గారి జీవితం యువతకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుందని నాయకులు అన్నారు.**

# ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

## – గత పాలకులు హామీల అమలులో విఫలం – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లుమేజర్ న్యూస్ (జనవరి 23) ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఖచ్చితంగా అమలు చేసి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని నమ్మకంతో ప్రజలు అధికారం అప్పగించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయమని ఆయన ప్రకటించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఒక్క పక్కా ఇల్లు, రేషన్ కార్డు ఇచ్చిన పాపను పోలేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న పథకాలు అమలు చేయడం లేదని ప్రతిపక్షం, స్వపక్షం ప్రశ్నిస్తున్నాయని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్వాన్నంగా ఉన్న ఇచ్చిన హామీ మేరకు పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆయన వివరించారు. పక్క ఇండ్ల మంజూరులో తొలి విడతలో స్థలం ఉండి గుడిసెలలో జీవిస్తున్న నిరుపేదలైన వారికి ప్రాధాన్యత ఇస్తామని అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాల కేటాయింపు లో ప్రజలు అపోహలు పడవద్దని అర్హులకు పథకాలు అందించేందుకే మరోసారి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. మున్సిపాలిటీలో స్థలం ఉండి ఇల్లు లేని వారు 612 మంది, ఇండ్లు, స్థలం లేనివారు 865 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం సంక్షేమ పథకాల కేటాయింపు నిరంతర ప్రక్రియని ఆయన వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్. వైస్ చైర్మన్ దుర్గయ్య మార్కెట్ చైర్మన్ గీత నరసింహ. కౌన్సిలర్ సుజాత రాములు .ప్రత్యేక అధికారి ఆదిలక్ష్మి .తహసిల్దార్ సిహెచ్ లలిత. కమిషనర్ వసంత కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ .నరసింహ .మానయ్య శ్రీశైలం .రవీందర్. జగన్ శ్రీకాంత్ .ప్రసాద్ .కాలే మల్లయ్య. పర్వతాలు .ఖాదర్ మైసయ్య. గ్రామస్తులు వెంకట్ రెడ్డి .శ్రీనివాసరెడ్డి .వెంకటేశ్వర్ రెడ్డి .లక్ష్మారెడ్డి .జగన్ రెడ్డి శంకర్. రవీందర్. శ్రీధర్ తిరుమలేష్. లింగం .కృష్ణ డేవిడ్ .సుధాకర్ రెడ్డి యాదిరెడ్డి .తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక గుర్రంపల్లి జాతర





జిల్లేడుబిచౌదరి గూడ, మేజర్ న్యూస్ (జనవరి23): మండల పరిధిలోని గుర్రంపల్లి గ్రామంలో వందల ఏళ్ళ చరిత్ర కలిగి అనేక మహిమలు కలిగిన గుర్రం రాతి విగ్రహం ఉన్న విషయం తరతరాలుగా సుపరిచితం. అలాంటి దైవమైన విగ్రహం ద్వారా చిన్న పిల్లలకు గ్రహ బాద, మానసిక, శారీరక రుగ్మతలు, భూత ప్రేత సంబంధమైన అనేక రోగాలు రాతి విగ్రహం యొక్క దీవెనల ద్వారా సంపూర్ణంగా తగ్గి పోయి సంతోషంగా జీవిస్తున్న విషయం జగమెరిగిన సత్యం. తాత ముత్తాతల కాలం నుంచి ప్రతి గురువారం 5 వారాలు చిన్న పిల్లలు మొక్కులు చెల్లించుకుంటారు. అక్కడికి సుదూర ప్రాంతాల కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఎన్ని రుగ్మతలు ఉన్నా గుర్రం దర్శనం చేసుకుంటే ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా పరిపూర్ణ ఆరోగ్య వ%శీ%తులు అవుతారు. ప్రధానంగా చిన్న పిల్లలకు విగ్రహ దర్శనం వర ప్రసాదం. నేటి నుంచి జాతర... గుర్రంపల్లి జాతర శుక్రవారం నుంచి ప్రారంభ కానుంది. మొదటి రోజు గంధం అలంకరణ చేస్తారు. 25న దీప, దీప అలంకరణ, 26న కందూరులు, 27న భజనలు జరుగుతాయి. గ్రామస్థులు, ధర్మ కర్తల ఆధ్వర్యంలో జాతర జరుగును.

# పేదవారికే మొదటి ప్రాధాన్యత... ఎమ్మెల్యే కాలే యాదయ్య




షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 23 ) :షాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలియజేశారు. నిరుపేదలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేశారు. ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని, ఎవరైనా ఇంకా ప్రభుత్వ పథకాల కొరకు దరఖాస్తు చేసుకోలేని వారు ఉంటే వారందరూ కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. వారందరి దరఖాస్తులు పరిశీలన చేస్తారని తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్లను ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ ఎంపీడీవో అపర్ణ, ఎమ్మార్వో కృష్ణయ్య, డిప్యూటీ ఎమ్మార్వో మధు, వ్యవసాయ అధికారులు, సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, నాయకులు తమ్మలి రవీందర్, మాజీ ఎంపీటీసీ గుండాల అశోక్, దండు రాహుల్, గంధం గౌరీశ్వర్, సురేందర్, బాలకృష్ణ,అక్తర్ పాషా, నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



గోధుమకుంట గ్రామానికి చెందిన సామల అంజిరెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ సభ్యులు చామకూర మల్లారెడ్డి అందజేశారు. గోధుమకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా వచ్చిన 10,000/- పది వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగినది...

కీసర, మేజర్ న్యూస్:

# "క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రతిభ పెరుగుతుంది"

- మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి
- నాగారం హైస్కూల్‌లో ఉత్సాహంగా రిపబ్లిక్ డే పోటీలు



కీసర,మేజర్ న్యూస్(జనవరి,23):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్ర రెడ్డి హాజరై, "క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రతిభ పెరుగుతుంది" అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. హెడ్ మాస్టర్ రాములు ఆధ్వర్యంలో మరియు పీటీ టీచర్ సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. విజేతలకు బహుమతులు అందజేస్తూ, వారి ప్రతిభను అభినందించారు.



# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పాలక మండలి ప్రమాణస్వీకారానికి హాజరైన సునీత మహేందర్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ లోని మూసాపేట్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి సునీత మహేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, ఆలయ కమిటీ చైర్మన్ తూము శ్రీహరి పటేల్ కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకరణ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు ,బాలాజీనగర్ డివిజన్అ ధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ,బ్లాక్, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రజలకు సేవ చేయడమే మా ప్రధాన లక్ష్యం”

● అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి:చంద్రా రెడ్డి






కీసర,మేజర్ న్యూస్(జనవరి,23):నాగారం మున్సిపాలిటీలో ప్రజాపాలన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 17వ వార్డులో రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ, “ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన సేవలను అందించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యం,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్, మున్సిపల్ అధికారులు పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. అదే విధంగా, 13వ వార్డులో ప్రజాపాలన వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, “ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో ఈ సమావేశాలు ఎంతో కీలకంగా ఉన్నాయి. తగిన పరిష్కారాలను తీసుకురావడం కోసం మున్సిపాలిటీ పునరంకితంగా పనిచేస్తోంది,” అని పేర్కొన్నారు. ఈ సభలో మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అందిన అభ్యర్థనలు, సమస్యల పరిష్కారంపై చర్చించి, తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.





## ఘనంగా... నారా లోకేష్ జన్మదిన వేడుకలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం మల్కాజిగిరిలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సఫిల్ గుడా చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కోఆర్డినేట ర్లు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అడ్ హాక్ కమిటీ మెంబర్స్ వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, పిట్ల రామకృష్ణ ముది రాజ్, బిగుళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుంటి భీమ్ రాజ్, ఎస్.రమేష్, బుర్ర రాజు గౌడ్, సోమశేఖర్, నరసమ్మ, సుమన్ బాబు, సుందర్, లక్ష్మణ్, ఈశ్వర్, శ్రీనివాస్, భాస్కరా చారి, ఆత్మకూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అగ్రహాన్ని చవి చూస్తున్న, కాంగ్రెస్. గందరగోళంగా గ్రామ సభలు : పి.వి.రాజేశ్వర్ రావు

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ప్రజల ఆగ్రహాన్ని చవిచూస్తున్న కాంగ్రెస్ పార్టీ, తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఛతికిల పడిందని, భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట తాజేశ్వర్ రావు విమర్శించారు. గురువారం కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రభుత్వం గ్రామ సభలు జరుపడం దేనికో ప్రజలు అర్థం కావడం లేదన్నారు. గ్రామ సభల పేరుతో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం, రైతు ఋణ మాఫీ ఏమైందని, రేషన్ కార్డులు లేవు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో, అర్హులు అయిన పేదలు అనర్హులుగా మిగిలిపోయారని, అర్హత లేని వారు అర్హులుగా ఇళ్ళు దక్కించుకోవడం రేవంత్ సర్కార్ కే ఘనత దక్కిందని పుల్లూరు ఎద్దేవా చేశారు. గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు నేటివరకు మహిళల కాతాల్లో జామకాలేదని గ్రామ సభల్లో మహిళలు నీలదీస్తుంటే ప్రజా ప్రతినిధులు సహనం కోల్పోయిన ప్రజల పై దురుసుగా ప్రవవర్తించడం సిగ్గు చెటన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు కేటాయింపులు పూర్తి తప్పుల తడక అని, తక్షణం జాబీతలను అర్హులతో పూర్తి చేసి ఇళ్ళు అందించాలని పీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## శారీర దారుడ్యానికి జిమ్ములు దోహదపడతాయి : కార్పొరేటర్ ధర్పల్లి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడా డివిజన్ పరిధిలోని అధికారి నగర్ కాలనీ లో 10లక్షల రూపాయలతో జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన “ఓపెన్ జిమ్” ని కాలనీ ప్రజలతో ప్రారంభించిన జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిమ్ములు శారీర దారుడ్యానికి దోహదపడతాయన్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఓపెన్ జిమ్ములను సద్వియోగపరచుకొని చక్కటి ఆరోగ్యాన్ని కలిగి ఉండటం శ్రేయస్కరమన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రైవేట్ జిమ్ లకు వెళ్లాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని తెలిపారు.వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ద్వారా మీ కమ్యూనిటీ హాల్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ గౌడ్,గౌస్, మహేశ్వరి, నరేష్, భాను, శివ,వినోద్ కాలనీ సభ్యులు మైసయ్య , దశరథ్, మహేందర్, జంగయ్య ,యాదగిరి, యాదమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత వృత్తి పైన గ్రామ అభివృద్ధి కమిటిల దాడులు ఆపాలి

**గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాలనారాయణ గౌడ్ డిమాండ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలోనీ వివిధ గ్రామాల్లో గీత వృత్తి , గీత కార్మికులపైన గ్రామాభివృద్ధి కమిటీల దాడులు , బహిష్కరణలు ఎక్కువ అయ్యాయని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని గీత వృత్తిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంఘం ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్ గారి ఆధ్వర్యంలో నగరంలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు పలు తీర్మానాలను ఆమోదించి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామలలో జరుగుతున్న గ్రామాభివృద్ధి కమిటీ (వి డి సి ) ల జులుంను గీత వృత్తి పైన వెంటనే రద్దు చేయాలని కోరారు. నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లాలో వీడిసిల ఆగాడాలు మితిమీరి పోయాయని, గీత వృత్తిదారుల జోలికి వస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానీ కి విజ్ఞప్తి చేశారు. సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేసి స్మృతి వనం ఏర్పాటు చేయాలని అన్నారు.జనగామ జిల్లాను సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలి,కొకా పేట లో గౌడ ఆత్మ గౌరవ భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ ,అధికార ప్రతి నిది పంజాల నర్సింహా గౌడ్,రాష్ట్ర నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## సేవలకు చిరునామాగా నిలుస్తున్న కౌటికే విఠల్ - ఉచిత భోజనం అందచేసేది వినూత్నమైనదే కాదు ,ఆకలి తీర్చే గొప్ప సేవ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : తన పాలసీదారుల పుట్టినరోజులను వినూత్నంగా జరపడం భారతీయ జీవిత బీమా సంస్థ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్ కే ప్రత్యేకతగా నిలుస్తోంది. తన విలువైన పాలసీదారుడు అనంత్ నకరికంటి పుట్టినరోజు సందర్భంగా, కౌటికె విఠల్ గురువారం హైదరాబాద్ బసవతారకం ఆసుపత్రి వద్ద వెయ్యి మందికి ఉచితపంక్తి భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి రోగుల కుటుంబ సభ్యులు, స్థానికంగా ఆకలితో ఉన్నవారికి ఆహార సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడుపల్లి రవి గుప్తా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఇప్పటి వరకు వ్యాపారంలో ఖాతాదారులకు విలువనిచ్చే దృక్పథం చూశాం కానీ జీవిత బీమా రంగంలో ఒక చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ తన పాలసీదారుల పుట్టినరోజును ఇలా ప్రజలకు ఆహార దానం రూపంలో జరపడం ఎంతో వినూత్నమైన విషయం. ఇది వినటమే కాక, చూడడం కూడా చాలా స్ఫూర్తిదాయకం, అన్నారు ఈ సందర్భంగా కౌటికె విఠల్ మాట్లాడుతూ,“ అనంత్ తన ఆలోచనా శక్తితో చిన్న వయసులోనే గొప్ప వ్యాపారవేత్తగా ఎదిగారు. ఆయన యువత కు ఆదర్శప్రాయుడు, వారి వ్యాపార దృక్పథం ఎంతో ప్రత్యేకమైనది. జీవిత బీమా ఏజెంట్ గా ఆయన నన్ను ఎంచుకోవడం నా అదృష్టం,”విఠల్ పేర్కొన్నారు.నా విలువైన ప్రతి పాలసీదారుడి పుట్టినరోజు ఇదే విధంగా వెయ్యి మందికి భోజనాలు అందించి, వారి ఆరోగ్య సుఖాలను కోరుతూ సేవలు అందించడమే నా లక్ష్యం అని, భోజనం చేసిన వారు వారి దీవెనలు తప్పకుండా అందిస్తారని అన్నారు.

